

# క్లౌడ్స్.. క్లిక్కింగ్స్..

నీలాకాశపు అందాలు.. తేలిపోయే మేఘాలు.. ఆ మబ్బుల్లోంచి మసకమసకగా కనిపించే సూర్యోదయ కిరణాలు.. వీటిని కెమెరాలో బంధించడం అద్భుతమే అవుతుంది. ఆ అద్భుతానికే.. క్లౌడ్‌స్కేప్ ఫొటోగ్రఫీ అని పేరు. ఇది.. ఆకాశంలో మేఘాల అందాన్ని చిత్రీకరించే కళ. చేతిలో ఉన్న మొబైల్ కెమెరా సహాయంతో.. ఆకాశంలోని అద్భుతమైన మేఘాల దృశ్యాలను క్యాప్చర్ చేయవచ్చు. మేఘాల రూపాలను, సరైన కాంతి, మొబైల్ కెమెరా సెట్టింగ్స్, కంపోజిషన్ టెక్నిక్స్‌తోపాటు ఎడిటింగ్ టిప్స్ కూడా తెలుసుకుందాం.

**క్లౌడ్‌స్కేప్ ఫొటోగ్రఫీ అంటే?**

ఆకాశంలో తేలిపోయే వివిధ రకాల మేఘాలను, వాటి ఆకృతులను, రంగులతోపాటు కాంతితో కలిసి అవి సృష్టించే అందమైన దృశ్యాలను ఫొటోల రూపంలో బంధించడమే.. క్లౌడ్‌స్కేప్ ఫొటోగ్రఫీ. వానకాలం, ఎండకాలం.. ఉదయం, సాయంత్రం ఇలా కాలం, సమయాన్ని బట్టి మేఘాలు విభిన్న రీతుల్లో కనిపిస్తాయి. ఫొటోగ్రఫీకి అనువైన అవకాశాన్ని కల్పిస్తాయి.

**సమయమే ముఖ్యం..**

మేఘాలను అందంగా ఫొటో తీయాలంటే.. అందుకు సరైన సమయాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం.

- **గోల్డెన్ అవర్** (Golden Hour) : సూర్యోదయం, సూర్యాస్తమయ కాలాన్ని గోల్డెన్ అవర్‌గా పిలుస్తాం. ఉదయం 6–8 గంటలు, సాయంత్రం 5–7 గంటల సమయాల్లో మేఘాలు బంగారు వర్ణంలో మెరిసిపోతుంటాయి.
- **బ్లూ అవర్** (Blue Hour) : సూర్యోదయానికి ముందు.. అంటే, 5–6 గంటల సమయం, సూర్యాస్తమయం తర్వాత 7–8 గంటల మధ్య కాలాన్ని బ్లూ అవర్ అంటాం. ఈ సమయంలో ఆకాశం నీలి, ఊదా, ఎరుపు, గులాబీ రంగుల్లో కనువిందు చేస్తుంది.



- **వర్షకాలం** (Monsoon Clouds) : ఈ కాలంలో భారీ మేఘాలు, చీకటి వాతావరణం ఉంటుంది. ఈ సమయంలో తీసే ఫొటోలు విభిన్నంగా వస్తాయి. వర్షపు మేఘాలు.. నీటి ప్రతిబింబాలతో అద్భుతమైన ఫొటోలు తీసేందుకు అనువుగా ఉంటాయి.
- **మబ్బు పట్టిన రోజులు** (Overcast Days) : ఆకాశంలో భారీగా మబ్బులు పట్టి ఉన్నప్పుడు.. సాఫ్ట్ లైటింగ్ ఉంటుంది. కాబట్టి హై–డైనమిక్ రేంజ్ (HDR) ఫొటోలు తీసుకోవచ్చు. బ్లాక్ అండ్ వైట్ ఫొటోగ్రఫీకి ఇది మంచి సమయం.



**ఉత్తమమైన ఫోన్లు :**

- iPhone 13/14/15 Pro : అద్భుతమైన హెచ్‌డీఆర్, నైట్‌స్కేప్ మోడ్ కోసం
- Google Pixel 7/8 Pro : AIబేస్డ్ స్కై డిటెయిల్స్ ట్యూనింగ్.
- Samsung Galaxy S22/S23 Ultra : అద్భుతమైన జూమ్, ప్రొ మోడ్
- OnePlus 11 & Xiaomi 13 Pro : హై డైనమిక్ రేంజ్, RAW మోడ్

**ఎడిటింగ్ కోసం..**

ఫొటోలు తీయడం మాత్రమేకాదు, వాటిని ఎడిట్ చేయడం కూడా ముఖ్యమే. కింద పేర్కొన్న కొన్ని యాప్స్.. మీ ఫొటోలని మరింత మెరుగుపరుస్తాయి.

- Snapseed : బ్రైట్‌నెస్, కాంట్రాస్ట్, కలర్ ట్యూనింగ్ కోసం.
- Lightroom Mobile : RAW ఫైల్ ఎడిటింగ్, టెక్స్చర్ అడ్జస్ట్‌మెంట్, షార్ప్‌నెస్‌ను మెరుగుపరచడానికి.
- VSCO : వింటేజ్, సినిమాటిక్ ఫిల్టర్ల కోసం.
- Pixlr & Photoshop Express : అదనపు ఎఫెక్ట్స్ కోసం.
- **ప్రొటిప్:** Lightroom లో Dehaze, Clarityటూల్‌ను ఉపయోగిస్తే.. మేఘాలు మరింత డీటెయిల్‌గా కనిపిస్తాయి.

**కెమెరా సెట్టింగ్స్**

మేఘాలను ఫొటో తీయాలంటే.. కెమెరాలో కొన్ని ముఖ్యమైన సెట్టింగ్స్ చేసుకోవాలి.

- **హెచ్‌డీఆర్ మోడ్ :** మేఘాల డిటెయిల్స్ మెరుగుపరిచేందుకు సహాయ పడుతుంది.
- **ఎక్స్‌పోజర్ తగ్గించండి :** ఫొటోలు ఓవర్ ఎక్స్‌పోజర్ అవ్వకుండా.. ఎక్స్‌పోజర్‌ని తగ్గించండి.
- **వైట్ బ్యాలెన్స్ :** మేఘాల నిజమైన రంగులను క్యాప్చర్ చేయడానికి వైట్ బ్యాలెన్స్‌ని అడ్జస్ట్ చేయండి.
- **అల్ట్రా–వైడ్ మోడ్ :** ఆకాశం, మేఘాలన్నీ ఫ్రేమింగ్ కావాలంటే.. అల్ట్రా–వైడ్ మోడ్‌లోకి వెళ్లండి.
- **రా మోడ్ :** ఎడిటింగ్ కోసం హై–క్వాలిటీ డిటైల్స్ కాప్చర్ అవడానికి రా (RAW) మోడ్‌ని వాడండి.
- **కంపోజిషన్ టెక్నిక్స్ :** క్లౌడ్‌స్కేప్ ఫొటోగ్రఫీని మరింత ఆకర్షణీయంగా మార్చే కొన్ని ముఖ్యమైన కంపోజిషన్ ట్రిక్స్ ఇవి.
- **రూల్ ఆఫ్ థర్డ్స్ :** కెమెరా గ్రిడ్‌లైన్స్ ఆన్ చేసి, మేఘాలు ఒక బాక్స్‌లో వచ్చేలా చూడండి. ఆకాశం, భూమి మధ్య సరైన బ్యాలెన్స్ ఉండేలా చూసుకోండి.
- **ఫోర్‌గ్రౌండ్ :** మేఘాలు మాత్రమే కాకుండా.. భూమిపై ఉండే గుట్టలు, చెట్లు, పొదలు, భవనాలు కూడా ఫ్రేమ్‌లో వచ్చేలా చూసుకోండి. ఇలాంటి ఫోర్‌గ్రౌండ్స్.. మీ ఫొటోలను కళాత్మకంగా మారుస్తాయి.
- **రిఫ్లెక్షన్ ఫొటోగ్రఫీ :** సరస్సులు, నదులు, వర్షపు నీటిలో మేఘాల ప్రతిబింబాలను క్యాప్చర్ చేయండి.
- **పనోరమా మోడ్ :** ఆకాశంలో విస్తృతంగా పరుచుకున్న మేఘాలను బంధించడానికి.. పనోరమా మోడ్ మంచి ఆప్షన్! సన్‌రైజ్, సన్‌సెట్ ఫొటోల కోసం ఈ మోడ్‌ను ఉపయోగించండి.
- **ప్రొ టిప్ :** లో యాంగిల్ లేదా హై యాంగిల్‌లో షూట్ చేస్తే.. మేఘాలు మరింత ఆసక్తికరంగా వస్తాయి.

చివరిగా.. క్లౌడ్‌స్కేప్ ఫొటోగ్రఫీ మీ క్రియేటివిటీని మెరుగుపరుస్తుంది. సరైన కాంతి, కంపోజిషన్, ఎడిటింగ్ టెక్నిక్స్ ఉపయోగించి.. మీరు అద్భుతమైన మేఘాల ఫొటోలు తీసుకోవచ్చు. వెంటనే మొబైల్ చేతిలోకి తీసుకోండి.. ఆకాశాన్ని నిశితంగా గమనించండి.. మేఘాల అందాన్ని ఫొటోగా మార్చండి!

... ✍ ఆడెపు హరికృష్ణ